# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ

**జిల్లా కార్యాలయము, ఎపి సిఆర్‌డిఏ ఆఫీసు రోడ్డు, విజయవాడ, ఫోన్ : 0866-2570626**

నెం.పి.డి.యస్2/మూమెంట్./ఎఫ్‌జి(37)/స్టేజ్-II/2017-18 ది.18-03-2017

## టెండరు ప్రకటన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ లిమిటెడ్, విజయవాడ, కృష్ణాజిల్లాలో క్రింద తెలిపిన స్టాకు పాయింట్లు నుండి గాని మరియు ఆయా మండల స్టాకు పాయింట్ పరిధిలోని మరి ఏ ఇతర గోదాముల నుండి గాని నిత్యావసర సరుకులైన బియ్యం, పంచదార, గోధుమలు, కందిపప్పు, పామెలిన్ ఆయిల్ మరియు ఇతర వస్తువులు, ప్రజా పంపిణీ పథకము ద్వారా గానీ మరియు సమయానుకూలంగా ఇతర పథకములకు సంబంధించి గానీ, ఆయా గోదాముల నుండి సంబంధిత మండలములోని అన్ని చౌకధరల దుకాణములకు 2017-18 సం॥నకు రవాణా చేయుటకు గాను ఆసక్తి వున్న రవాణా కాంట్రాక్టరుల నుండి షీల్డు టెండర్లు కోరడమైనది.

| వ. నెం. | మండల స్టాకిస్టు కేంద్రము | నిత్యావసర వస్తువులు రవాణా చేయవలసి మండలములు | కనీస స్వంత వాహన సామర్థ్యం 30టన్నులు కలిగి ఉండవలెను (వాహనాల సంఖ్య) | EMD (రూ) | సెక్యూరిటీ డిపాజిట్ | బ్యాంకు గ్యారంటి |
|---|---|---|---|---|---|---|
| 01. | బంటుమిల్లి | బంటుమిల్లి, కృత్తివెన్ను | 2 | 75,000 | 1,75,000 | 2,25,000 |
| 02. | జగ్గయ్యపేట | జగ్గయ్యపేట, వత్సవాయి | 2 | 1,00,000 | 2,50,000 | 3,50,000 |

**నిబంధనలు :**

1). టెండరు ఫారములు నియమ నిబంధనల పత్రమనకు రూ.3,000/- (అక్షరాల మూడు వేల రూపాయలు) బ్యాంకు డ్రాఫ్టు రూపములో ఏదేని షెడ్యూలు లేదా, జాతీయం చేయబడిన బ్యాంకులపై జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థకు, విజయవాడలో చెల్లింపబడునట్లుగా దాఖలు చేసి అన్ని పని దినములలో జిల్లా మేనేజరు, విజయవాడ వారి కార్యాలయము నుండి పొందవచ్చును.

2). పూర్తి చేయబడిన టెండరు ఫారములతో పైన చూపబడిన **EMD**లు ఏదేని షెడ్యూలు లేదా జాతీయ చేయబడిన బ్యాంకుపై జిల్లా మేనేజర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు, విజయవాడలో చెల్లింపబడునట్లుగా దాఖలు చేయవలెను. ఇ.యం.డి. జతచేయని టెండరు ఫారములు తిరస్కరించబడును.

Contd.P.......2

## షెడ్యూలు

1. టెండరు ఫారాలు అమ్మకము: ది.20.03.2017, సమయము: ఉ॥ 10.30గం॥ల నుండి
2. టెండరు ఫారాలు అమ్మకము: ది.30.03.2017, సమయము: మ॥1.00గం॥ వరకు
3. పూర్తి చేసిన టెండరు ఫారాల స్వీకరణ తేది:30.03.2017 సమయము: సా॥ 3.00గం॥లవరకు జిల్లా మేనేజరు, ఎ.పి.ఎస్.సి.ఎస్.సి.యల్. గవర్నరుపేట, విజయవాడ.
4. టెండరు తెరిచే తేది: 30.03.2017, సమయము: సా॥ 5.00గంటలకు
5. టెండరు తెరచు ప్రదేశం: జాయింట్ కలెక్టర్ వారి క్యాంప్ ఆఫీసు, విజయవాడ

పైన తెలిపిన టెండరు తెరచు రోజు సెలవు దినముగా ప్రకటించిన యెడల మరుసటి పనిదినమున టెండరు తెరువబడును.

గమనిక:

**1). 2 మండలాలు కలిగియున్న యం.యల్.ఎస్. పాయింట్లకు గాను టెండరుదారుడు 3 వాహనములు 10 మెట్రిక్ టన్నులు లేదా 30 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల స్వంత వాహనములు కలిగియుండవలెను. మరియు 3 లేదా అంతకన్నా ఎక్కువ మండలాలు కలిగియున్న యం.యల్.ఎస్. పాయింట్లకు గాను 30 మెట్రిక్ టన్నుల కెపాసిటి ఉన్న స్వంత వాహనములతో పాటు అదనముగా మరో 30 మెట్రిక్ టన్నుల కెపాసిటీ కలిగిన ట్రక్స్/ క్యాబ్‌స్టార్స్/ట్రాక్టర్లు అద్దెకు తీసుకోవాలి.**

2). రేషన్ షాపు డీలరు గాని, వారి బంధువులుగాని ఈ టెండరులో పాల్గొనుటకు అర్హులు కారు.

3). గతములో బ్లాక్ లిస్టులో ఉన్న కాంట్రాక్టర్లు, వారి సంబంధితులు అర్హులు కారు.

4). ప్రస్తుతము స్టేజి-1, రవాణా కాంట్రాక్టర్లుగా ఉన్నవారు, వారి సంబంధీకులు గాని, ఈ టెండరు వేయుటకు అర్హులు కారు

5). పై 1,2,3 నిబంధనలలో పేర్కొనబడిన వారు కాదని టెండరు వేసినచో, తరువాత వారు నిషేధించబడిన వారు అని రుజువు అయిన యెడల వారి టెండరు ఎటువంటి నోటీసు ఇవ్వకుండానే రద్దు చేయబడును. మరియు క్రిమినల్ చర్య తీసుకొనబడును.

6). ప్రభుత్వము వారి ఉత్తర్వులను అనుసరించి ఇన్‌కంట్యాక్స్ మరియు సర్వీస్ ట్యాక్స్ మొదలగునవి రవాణా చార్జీలు బిల్లు నందు మినహాయింపబడతాయి

7). నియమనిబంధనలు వివరించుటకు, సందేహాల నివృత్తి కొరకు టెండరుదారులందరితో ది.30.03.2017వ తేదిన ఉ॥ 10.30గం॥లకు జిల్లా మేనేజర్ కార్యాలయము నందు సమావేశము నిర్వహించబడును మరియు ఇతర వివరముల కొరకు అసిస్టెంట్ మేనేజర్ (పరిపాలన) వారిని సంప్రదించగలరు. సెల్: 9963479156.

8). జి.పి.యస్. సంబంధిత చార్జీలు స్వంత వాహనమునకు, అద్దె వాహనమునకు సదరు కాంట్రాక్టరు చెల్లించవలసి ఉంటుంది.

గంధం చంద్రుడు, I.A.S.

జాయింటు కలెక్టరు మరియు E.O.E.D., జిల్లా పౌరసరఫరాల సంస్థ, కృష్ణాజిల్లా